ప్రజాశక్తి
శుక్రవారం 3 మే 2024
8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

గుట్టు రట్టు

- భారీగా నకిలీ నోట్లు, మద్యం పట్టివేత
- పోలీసుల అదుపులో కీలక నిందితులు
- ఎన్నికల వేళ తనిఖీలను విస్తృతం చేసిన పోలీసులు

నకిలీ మద్యం సీసాలను చూపుతున్న సిపి రవిశంకర్

విశాఖలో గురువారం భారీగా నకిలీ నోట్లు, మద్యం, గోల్డ్ కాయిన్లు పట్టుబడ్డాయి. వేర్వేరు చోట్ల పోలీసులు మాటువేసి తనిఖీలు చేపట్టగా నిందితులు చేతికిచిక్కారు. ఎన్నికల వేళ ఇలా నకిలీ నోట్లు, మద్యం పట్టుబడటంతో నగరంలో తీవ్ర చర్చ సాగుతోంది.

ప్రజాశక్తి - ఆనందపురం, ఎంవిపి.కాలనీ విలేకరులు

50 లక్షల దొంగనోట్లు, గోల్డ్ కాయిన్స్‌ను ఆనందపురం పోలీసులు భీమిలి క్రాస్‌రోడ్ చెక్‌పోస్టు వద్ద పట్టుకున్నారు. ఫేక్ కరెన్సీ రవాణా జరుగుతుందని అందిన సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ సిఐ ఎన్.మల్లేశ్వరరావు ఆదేశంతో ఆనందపురం సిఐ టివి.తిరుపతిరావు పోలీసు సిబ్బందితో కలిసి భీమిలి క్రాస్‌రోడ్డు చెక్ పోస్ట్ వద్ద వాహన తనిఖీలు నిర్వహించారు. తగరపువలస నుంచి విశాఖపట్నం వైపుగా వెళ్తున్న కారు డ్రైవరు పోలీసులను చూసి కారును వెనక్కు తిప్పి వెళ్లిపోవడానికి ప్రయత్నించాడు. గమనించిన పోలీసులు కారును వెంబడించి పట్టుకున్నారు. ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు. కారులోని ఫేక్ కరెన్సీ, ఫేక్ గోల్డ్ కాయిన్స్‌ను, రెండు కత్తులను, ఒక రాడ్‌ను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులకు పట్టుబడ్డవారిలో హేమచంద్రరావు, సునీల్, హరి శ్రీను, హేమంత్ కుమార్, ఎం.సుబ్బారెడ్డి, ధనాల శ్రీనివాస్ ఉన్నారు. ఈ సందర్భంగా ఎసిపి సునీల్ విలేకరులతో మాట్లాడుతూ తప్పు చేస్తే ఎలాంటివారినైనా వదిలేది మిగతా 2లో..

నకిలీ నోట్లు, గోల్డ్ కాయిన్స్‌ను మీడియాకు చూపుతున్న ఆనందపురం పోలీసులు

నక్కపల్లిలో బ్యాంకు వద్ద బారులుతీరిన పింఛనుదారులు

పింఛన్ తిప్పలు

బ్యాంకుల వద్ద లబ్ధిదారుల పడిగాపులు

ప్రజాశక్తి - నక్కపల్లి, పద్మనాభం విలేకరులు

సామాజిక భద్రత పింఛను లబ్ధిదారులకు ఈ నెలా తిప్పలు తప్పలేదు. నిర్దేశిత లబ్ధిదారుల ఖాతాలోకి పింఛన్ సొమ్మును ప్రభుత్వం జమ చేయగా ఆ మొత్తాన్ని తీసుకునేందుకు వృద్ధులు, పలు రకాల పింఛనుదారులు గురువారం ఇబ్బందులు పడ్డారు. నక్కపల్లిలోని ఐఒబి బ్రాంచి పింఛను లబ్ధిదారులతో కిక్కిరిసిపోయింది. గంటలకొద్దీ డబ్బుల కోసం వేచి ఉండాల్సిన పరిస్థితి దాపురించింది. మండుటెండలో లబ్ధిదారులు బ్యాంకుల వద్దకు చేరుకుని నానా అవస్థలుపడ్డారు. విశాఖ జిల్లాలోని పద్మనాభం, ఆనందపురం మండలాల్లోనూ పింఛనుదారులు ఇబ్బందులు పడ్డారు. పద్మనాభం మండలానికి సంబంధించి పద్మనాభంలో యూనియన్ బ్యాంకు, గ్రామీణ వికాస్ బ్యాంకు, రెడ్డిపల్లి, మిగతా 2లో..

ల్యాండ్ టైటిల్ యాక్ట్‌పై బాబు, పవన్ అబద్ధాలు

వార్త 2లో..

తూర్పులో 'సిద్ధం' టోకెన్లపై రగడ

వార్త 2లో..

తాళ్లవలసలో వైసిపి, టిడిపి పరస్పర దాడులు

వార్త 2లో..

ఉత్తరాంధ్రను ఆర్థిక, క్రీడా రాజధానిగా తీర్చిదిద్దుతాం

జనసేన అధినేత పవన్

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ఎన్నికల్లో గెలిస్తే ఉత్తరాంధ్రను ఆర్థిక, క్రీడా రాజధానిగా తీర్చిదిద్దుతామని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. రాష్ట్ర బంగారు భవిష్యత్తు కోసం ప్రాణ త్యాగానికైనా సిద్ధంగా ఉన్నానని చెప్పారు. గురువారం విశాఖ దక్షిణ నియోజకవర్గం పరిధిలోని పూర్ణామార్కెట్ వద్ద వారాహి విజయ యాత్ర సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్‌కు భూములు దోచుకోవడమే తెలుసు తప్ప భూమి నుంచి సంపదను సృష్టించడం తెలీదని విమర్శించారు. వైసిపి ఫ్యాక్షనిజాన్ని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నానన్నారు. తాను అసెంబ్లీలో ఉండి ఉంటే రాష్ట్రంలో జరుగుతున్న అన్యాయాలపై నిలదీసేవాడినన్నారు. వైసిపి గూండాలు మహిళల, ప్రజల ఆస్తుపాస్తుల జోలికొస్తే వాళ్ల మోకాళ్ల విరగ్గొట్టి జగదాంబ సెంటర్‌లో కూర్చోబెడతానన్నారు. అందరూ కలిసికట్టుగా జగన్‌ను ఎదుర్కోకపోతే రాష్ట్రం సర్వనాశనం అవుతుందన్నారు. అవినీతి, అరాచకాలకు కేరాఫ్‌గా మారిన అధికార పార్టీని బంగాళాఖాతంలో కలిపేయాలన్నారు. అందరూ కలిసి కట్టుగా ఉండి కూటమిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి విశాఖ ఎంపీ అభ్యర్థి శ్రీభరత్, విశాఖ దక్షిణ ఎమ్మెల్యే అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొన్నారు.

సభలో మాట్లాడుతున్న పవన్ కల్యాణ్

సమర్థవంతంగా ఎన్నికల విధులు

- జిల్లాలో ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి
- విశాఖ జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : అధికారులు అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ.. సమన్వయం వహిస్తూ ఎన్నికల విధులను సమర్థవంతంగా.. విజయవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున పేర్కొన్నారు. అన్ని అంశాలపై పూర్తి స్థాయిలో అవగాహన పెంచుకొని పనిచేయాలని, ఎలాంటి క్లిష్ట పరిస్థితి ఎదురైనా ఆందోళన చెందకుండా ధైర్యంగా ఉండాలని, విధులను సక్రమంగా నిర్వహించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద మౌలిక వసతుల కల్పనపై సంబంధిత ఆర్‌ఒలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఎలాంటి పొరపాట్లకూ తావులేకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆర్‌ఒ, ఎఆర్‌ఒ, సెక్టోరల్ అధికారులు, రూట్ అధికారులకు స్థానిక విఎంఆర్‌డిఎ చిల్డ్రన్ ఎరీనాలో గురువారం ఇవిఎంల వినియోగం, ఇతర అంశాలపై నిర్వహించిన శిక్షణ సదస్సులో కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పాటిస్తూ విధులను విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియలో సెక్టోరల్ అధికారుల పాత్ర చాలా కీలకమని, వారు ప్రతి అంశంపై పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకోవాలని అన్నారు. జిల్లాలోని 1991 పోలింగ్ కేంద్రాల్లో ఇప్పటికే అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు చర్యలు చేపట్టామని, మిగతా 2లో..

శిక్షణా కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్ మల్లికార్జున

మొదటి పేజీ తరువాయి..

గుట్టు రట్టు

లేదన్నారు. కార్యక్రమంలో అనందపురం సిఐ తిరుపతిరావు, ఎస్ఐలు సంతోష్, శివ, పాల్గొన్నారు.

ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో భారీ నకిలీ మద్యాన్ని పెందుర్తి స్పెషల్ ఎన్ఫోర్సుమెంట్ బ్యూరో పోలీసులు పట్టుకున్నారు. ఈ మేరకు గురువారం మధ్యాహ్నం పోలీసు కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నగర పోలీస్ కమిషనర్ ఎ.రవిశంకర్ కేసు వివరాలు వెల్లడించారు. ఒడిశా నుంచి ఆరు నెలల క్రితం సుశాంత్ పాత్రో, శిరీష పెందుర్తికి వచ్చి నివాసం ఉంటున్నారు. విజయనగరం జిల్లా కొత్తవలస సమీపంలో ఇల్లు అద్దెకి తీసుకుని ఒడిశా నుంచి ముడి సరుకులు తెప్పించి గుట్టుచప్పుడు కాకుండా వ్యాపారం సాగిస్తున్నారు. తాజా దాడుల్లో హోమియోపతి మందులు బెల్లడోనా, కార్బో వెజిటబుల్, అస్పుడొస్పెర్మ, క్యార్మల్ కలర్ ఉపయోగించి నకిలీ మద్యం తయారు చేస్తున్న సుశాంత్ పాత్రోను పోలీసులు పట్టుకున్నారు. ఆయన నుంచి మద్యం డంప్‌ను స్వాధీనం చేసుకున్నారు. అందులో 1065 హోమియోపతి బాటిల్స్, 677 స్టెర్లింగ్ రిజర్వ్ బాటిల్స్, 400 లీటర్ల కృత్రిమ మద్యం ఉన్నాయి. నిందితులపై అనకాపల్లి జిల్లాలో గతంలో కేసులు నమోదయ్యాయి. కీలక నిందితుల సమాచారాన్ని త్వరలో తెలియజేస్తామని సిపి అన్నారు. డంప్‌ను స్వాధీనం చేసుకున్న ఎస్ఇబి జాయింట్ డైరెక్టర్ శ్రీనివాసరావును, సుబ్బారావు, సరోజా దేవి, మహేష్, అప్పారావు, శివ, అశోక్, నాయుడు, మధుసూదన్, రామలక్ష్మిలను అభినందించారు.

పింఛన్ తిప్పలు

అనంతవరంల్లో స్టేట్ బ్యాంకు బ్రాంచిలు ఉండగా ఆయా చోట్ల పింఛనుదారులు పడిగాపులు కాసారు. బ్యాంకు సేవల్లో తీవ్ర జాప్యం నెలకొంది. ఉమ్మడి విశాఖలోని అల్లూరి జిల్లా డుంబ్రిగుడలోని యూనియన్ బ్యాంకు, కించుమండలోని స్టేట్ బ్యాంకుకు పెద్ద సంఖ్యలో పింఛన్‌దారులు తరలివచ్చారు. సుమారు 20 నుంచి 30 కిలోమీటర్ల దూరం నుంచి వారంతా తీవ్ర ఇబ్బందులు పడుతూ బ్యాంకుల వద్దకు చేరుకున్నారు. హుకుంపేటలోని బ్యాంక్ ఆఫ్ బరోడా వద్ద పింఛనుదారులు పడిగాపులు కాస్తూ కనిపించారు.

సమర్ధవంతంగా ఎన్నికల విధులు

మరొక్కసారి సంబంధిత ఆర్ఒలు ఆయా కేంద్రాల వద్ద కావాల్సిన అవసరాలను గుర్తించి యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఓటర్లకు ఇబ్బంది లేకుండా క్యూలైన్లు ఏర్పాటు చేయాలని, ఎండ తగలకుండా షామియానాలు వేయాలని సూచించారు. తాగునీరు అందుబాటులో ఉంచాలని, ఎన్‌సిసి వాలంటీర్ల ద్వారా ఓటర్లకు సహాయ సహకారాలు అందించాలని చెప్పారు. నడవలేని స్థితిలో ఉన్నవారి కోసం ప్రత్యేకంగా వీల్‌ఛైర్లు సమకూర్చామని తెలిపారు. విద్యుత్ సమస్యలపైనా దృష్టిపెట్టామన్నారు. ప్రతి చోటా మరుగుదొడ్లు ఉన్నాయో లేదో చూసుకోవాలని, ఒకవేళ లేకపోతే బయో టాయిలెట్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. 13న జరిగే పోలింగ్ ప్రక్రియలో అధికారులంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆ రోజు ఉదయం 5 గంటలకే మాక్ పోలింగ్ ప్రారంభం కావాలని, సంబంధిత సాంకేతిక ప్రక్రియలను నిర్దేశిత సమయంలోగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఇవిఎంలను తీసుకెళ్లే క్రమంలో ఎండలో ఎక్కువసేపు ఉంచకుండా జాగ్రత్తలు వహించాలని చెప్పారు. విశాఖ పార్లమెంటు బరిలో 33 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్న నేపథ్యంలో ప్రతి పోలింగ్ కేంద్రంలో దానికి తగ్గ ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. మూడు బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్, వీవీ ప్యాట్ యూనిట్ ఉంచేందుకు అనువుగా బల్లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. పిఒలు తప్పకుండా ఫోన్ ఆన్ చేసి ఉంచాలని, అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. అనంతరం ఇవిఎంల వినియోగంపై ప్రత్యక్ష డెమో అందజేశారు. సదస్సులో జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్ కుమార్, బెల్ అధికారి వినాయక తదితరులు పాల్గొన్నారు.

హోం ఓటింగ్‌కు పటిష్ట చర్యలు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు జిల్లాలో 85 ఏళ్లు దాటిన వయోవృద్ధులకు, 40 శాతం అంగవైకల్యం పైబడిన వారికి ఈ నెల 7, 8వ తేదీల్లో హోం ఓటింగ్ నిర్వహిస్తామని, ఆ మేరకు జిల్లాలో పటిష్ట చర్యలు చేపడుతున్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున పేర్కొన్నారు. ఒక వేళ ఆ రెండు తేదీల్లో ఎవరైనా మిగిలిపోతే మే 9వ తేదీన మరొకసారి అవకాశం కల్పిస్తామని తెలిపారు. అప్పటికీ ఓటు హక్కును వినియోగించుకోకపోతే తన హక్కును కోల్పోయినట్లేనని స్పష్టం చేశారు. జిల్లాలో 1,404 మంది హోం ఓటింగ్ కోసం దరఖాస్తు చేసుకున్నారని, ఈ మేరకు అన్ని ఏర్పాట్లు చేశామని వివరించారు. ఏడుగురు సభ్యులతో కూడిన అధికార బృందం ఈ ప్రక్రియను నిర్వహిస్తుందని పేర్కొన్నారు. హోం ఓటింగ్ విధి, విధానాలపై అవగాహన కల్పించే నిమిత్తం గురువారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ వీసీ హాలులో జిల్లా కలెక్టర్, ఎడిసి కెఎస్.విశ్వనాథన్‌తో కలిసి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ క్రమంలో అభ్యర్థులకు హోం ఓటింగ్ నిర్వహణ ప్రక్రియ గురించి అవగాహన కల్పించారు. వారి సందేహాలను నివృత్తి చేశారు. ఫాం-12డి ద్వారా ఇప్పటికే బిఎల్ఒలకు దరఖాస్తు అందజేసిన ఓటర్లకు ఈ నెల 7, 8వ తేదీల్లో ఇంటివద్దే ఏడుగురు అధికారులతో కూడిన బృందం వెళ్లి ఓటింగ్ ప్రక్రియ నిర్వహిస్తుందని పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు పిఒ, ఇద్దరు సహాయకులు, వీడియోగ్రాఫర్, ఎస్కార్టు, పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో రహస్య పద్ధతిలో ఓటింగ్ ఉంటుందని వివరించారు.

బమ్మిడి సూర్యనారాయణకు సత్కారం

ప్రజాశక్తి - ఆనందపురం : భీమిలి బార్ అసోసియేషన్ ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఉపాధ్యక్షునిగా ఎన్నికైన బమ్మిడి సూర్యనారాయణను బార్ అసోసియేషన్ సభ్యులు, గ్రామస్తులు ఘనంగా సత్కరించారు. పలు సేవా కార్యక్రమాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్న ఆయనకు ఆరోసారి అసోసియేషన్‌కు ఎన్నికకావడంపై అందరూ అభినందనలు తెలిపారు.

ల్యాండ్ టైటిల్ యాక్ట్‌పై బాబు, పవన్ అబద్ధాలు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ఎపి ల్యాండ్ టైటిల్ యాక్ట్‌పై చంద్రబాబు, పవన్ కల్యాణ్ పచ్చి అబద్ధాలకోర్లుగా విషప్రచారం చేస్తున్నారని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. గురువారం విశాఖలోని లాసన్స్ బే కాలనీలో ఉన్న వైసిపి ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడారు. ప్రైవేటు ఆస్తుల రిజిస్ట్రేషన్ ప్రక్రియలో హక్కుదారులకు కేవలం జిరాక్స్ పేపర్లు ఇస్తారని.. ఒరిజినల్ ప్రభుత్వం దగ్గరే ఉంటాయనేది పచ్చి అబద్ధమని అన్నారు. వైసిపిపై నిందలేస్తూ తద్వారా ఎన్నికల్లో లబ్ధిపొందాలనేది తెలుగుదేశం, జనసేనల వ్యూహమన్నారు. ఎపి ల్యాండ్ టైటిలింగ్ యాక్టు అనేది ఇంకా పరిశీలన స్థాయిలోనే ఉందని తెలిపారు. దీన్ని మరుగునబెట్టి కేవలం ఎన్నికల్ని దృష్టిలో ఉంచుకుని అమల్లోలేని చట్టంపై మాట్లాడి ప్రజల్లో విషబీజాలు నాటడమనేది సంస్కారవంతమైన రాజకీయం కాదని అన్నారు.

తూర్పులో 'సిద్ధం' టోకెన్లపై రగడ

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : విశాఖ తూర్పు నియోజకవర్గంలో సిద్ధం టోకెన్లపై రగడ నడుస్తోంది. 20వ వార్డులో టోకెన్ల రగడ రాజుకుంది. వైసిపి విశాఖ తూర్పు నియోజకవర్గ అభ్యర్థి ఎంవివి.సత్యనారాయణ తూర్పులో అన్ని వార్డుల్లో సిద్ధం సభలు నిర్వహిస్తున్నారు. సిద్ధం సభకు హాజరైన ప్రజలకు అనంతరం టోకెన్లు జారీ చేస్తున్నారు. ఆ టోకెన్లు ఎవరి దగ్గర ఉంటే వారికి మాత్రమే రూ.1000 ఇస్తున్నట్టు సమాచారం. ఇదిలా ఉండగా 20వ వార్డు, చినవాల్తేరు, రజకవీధిలో వార్డు కార్పొరేటర్ మువ్వల లక్ష్మీ ఆధ్వర్యంలో కొన్ని రోజుల క్రితం సిద్ధం సభ నిర్వహించారు. ఆ రోజున అక్కడి వారికి టోకెన్లు ఇచ్చారు. అయితే రజకవీధిలో జరిగిన సిద్ధం సభకు తమకు టోకెన్లు ఇవ్వలేదని చంద్రమౌళి అనే యువకుడు వైసిపి నాయకులను ప్రశ్నించాడు. దీంతో గుర్రాల రాజు, గుర్రాలు శ్రీను చంద్రమౌళిపై దాడి చేశారు. దాడితో రగిలిపోయిన చంద్రమౌళి క్షణికావేశంలో గుర్రాల రాజుపైనా, ఆయన సోదరుడు గుర్రాల శ్రీనుపైనా కత్తితో దాడి చేయబోగా వారు తప్పించుకున్నారు. విషయం తెలుసుకున్న త్రీటౌన్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని ఇరువురినీ అదుపులోకి తీసుకొని విచారణ చేపడుతున్నారు.

4న 'మన పోరాటం' ఆడియో విడుదల

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ఈ నెల 4న మన పోరాటం ఆడియో సిడీని ఆవిష్కరిస్తామని తెలుగు శక్తి అధ్యక్షుడు బివి.రామ్ తెలిపారు. గురువారం ఉదయం ఎంవిపి కాలనీలోని తెలుగుదేశం పార్టీ భీమిలి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు క్యాంపు కార్యాలయంలో 'మన పోరాటం' పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రామ్ మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి సాగిస్తున్న ప్రజా కంటక పాలనను కళ్లకుకట్టే విధంగా ఇప్పటివరకు తాము 8 పాటలు విడుదల చేశామన్నారు.

రామచంద్రయాదవ్‌పై దాడి హేయం

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : భారత చైతన్య యువజన పార్టీ అధ్యక్షుడు బోడే రామ చంద్ర యాదవ్‌పై చిత్తూరు జిల్లా పుంగనూరులో జరిగిన హత్యాయత్నం పట్ల ప్రభుత్వం, ముఖ్యమంత్రి జగన్, డిజిపి ఇప్పటి వరకూ ఏం చర్యలు చేపట్టారని ఆ పార్టీ విశాఖ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మురపాల బాలాజీ యాదవ్ ప్రశ్నించారు. గురువారం విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ నాయకునికి, తమ పార్టీ అభ్యర్థులకు రక్షణ కల్పించాలని కోరారు. దాడిని ఖండించారు. కార్యక్రమంలో ఆ పార్టీ నేతలు పాల్గొన్నారు.

తాళ్లవలసలో వైసిపి, టిడిపి పరస్పర దాడులు

ప్రజాశక్తి -భీమునిపట్నం : మండలంలోని తాళ్లవలస పంచాయతీ, గొల్లలతాళ్లవలసలో బుధవారం రాత్రి సుమారు 11 గంటల సమయంలో వైసిపి, టిడిపి గ్రూపుల మధ్య పరస్పరం దాడులు జరిగాయి. ఈ దాడుల్లో గాయాల తీవ్రతను చూస్తే మారణాయుధాలు ఉపయోగించారని తెలుస్తోంది. రాళ్లు, కర్రలు, కొన్ని మారణాయుధాలతో పరస్పరం జరిగిన దాడుల్లో గొల్లల తాళ్లవలసకు చెందిన కొంగరాని సూర్యనారాయణ (సూరిబాబు) మెడ వెనుక భాగంలో తీవ్ర గాయాలయ్యాయి. ఇతని మెడ వెనుక భాగంలో ప్రత్యర్థులు కత్తితో దాడిచేసినట్టుగా గాయాన్ని బట్టి తెలుస్తోంది. అక్కరమాని ఎర్రయ్య (60)కు చెవి వెనుక భాగంలో, అక్కరమాని అప్పలరాజు (32) కాలికి తీవ్ర గాయాలయ్యాయి. కొట్లాట జరిగిందన్న సమాచారంతో నార్త్ సబ్ డివిజన్ ఎసిపి సునీల్, భీమిలి సిఐ డి రమేష్, సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారు. పరిస్థితి చేయి దాటిపోకుండా వైసిపి, టిడిపిలకు చెందిన కొందరిని అదుపులోకి తీసుకున్నారు. భీమిలి సిఐ రమేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. తీవ్ర గాయాలైన ముగ్గురిని భీమిలి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం వైద్యుల సలహా మేరకు విశాఖ కెజిహెచ్‌కు తరలించారు.

Format C-1

Declaration about criminal cases

(As per the judgment dated 25th september 2018, of Hon'ble supreme court in WP (Civil) No 536 of 2011 (Public interest foundation & Ors. vs. Union of india & Anr)
Name and address of candidate: **ATTILI VIMALA**
Name of the political Party: **Communist Party of india (CPI).**
(Independent candidates should write "Independent" here)
Name of Election: Andra Pradesh General Election.
Name of Constituency: No.24 Visakhapatnam West Assembly Constituency.
I **ATTILI VIMALA** (Name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents.

పట్టిక

(a)	FIR నంబర్‌తో సంబంధిత పోలీస్ స్టేషన్ పేరు మరియు చిరునామా	CR No 319/2017 II టౌన్ పోలీస్ స్టేషన్, విశాఖపట్నం	CR No 596/2017 III టౌన్ పోలీసు స్టేషన్ విశాఖపట్నం	CR No 352/2016 ఎయిర్‌పోర్టు పోలీస్ స్టేషన్, విశాఖపట్నం
(b)	కోర్టు పేరుతో కేసు సంఖ్య	సిసి నెం.2695/2021 IInd Acm కోర్టు విశాఖపట్నం	సిసి నెం.434/2018 IIIrd AJCJ కోర్టు విశాఖపట్నం	సిసి నెం.208/16 IIIrd Acm కోర్టు విశాఖపట్నం
(c)	ప్రమేయం ఉన్న సంబంధిత చట్టాలు/కోడ్‌ల సెక్షన్ (లు) (విభాగం యొక్క సంఖ్యను ఇవ్వండి, ఉదా IPC యొక్క సెక్షన్...మొదలైనవి)	u/s 143, 269 435 IPC	U/sec 143, 188, 341, 353 R/w 34 IPC	Sec 341, 283, R/w 34 IPC
(d)	నేరం యొక్క సంక్షిప్త వివరణ	పౌర హక్కుల కోసం ధర్నా నిర్వహించగా ఇతర ప్రజా సంఘాల నేతలతో కలిపి నమోదైనవి	అందాల పోటీలను నిర్వహణను నిరసిస్తూ మహిళా సంఘాలు నిర్వహించిన ఆందోళన సందర్భంగా నమోదైనవి	ప్రత్యేక హొదా కోరుతూ ప్రజాప్రతినిధుల వైఖరిపై ఆందోళనలో పాల్గొన్న సందర్భంగా నమోదైనవి
(e)	అభియోగాలు రూపొందించబడినవా (అవును లేదా కాదు అని పేర్కొనండి)	అవును	అవును	అవును
(f)	పైన (e)కి సమాధానం అవును అయితే, ఛార్జీలు రూపొందించబడిన తేదీని తెలియజేయండి	25-10-2017	29-10-2017	11-09-2016
(g)	ప్రొసీడింగ్స్‌కు వ్యతిరేకంగా పునర్విమర్శ కోసం ఏదైనా అప్పీల్/దరఖాస్తు దాఖలు చేయబడిందా (అవును లేదా కాదు అని పేర్కొనండి)	కాదు	కాదు	కాదు

తూర్పులో స్థానికులకు అవకాశం కల్పించాలి

స్వతంత్ర అభ్యర్థి ఆదాడ రమణి

ప్రజాశక్తి - ఆరిలోవ : తూర్పు నియోజకవర్గంలో దీర్ఘకాలిక సమస్యలపై అవగాహన ఉండి, స్థానిక బిసి మహిళనైన తనకు మద్దతు తెలపాలని స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేస్తు ఆదాడ రమణి కోరారు. ఆరిలోవ శ్రీకాంత్‌నగర్‌లో గురువారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ, తన భవిష్యత్తు కార్యాచరణ, స్థానిక సమస్యలు, వాటిని పరిష్కరించేందుకు చేయబోయే కార్యాచరణ వివరించారు. ఇప్పటి వరకు తూర్పులో స్థానికేతరులకే రాజకీయంగా అన్ని పార్టీలు ప్రాధాన్యత ఇస్తున్నాయన్నారు. ఒక బిసి మహిళగా తనను అసెంబ్లీకి పంపిస్తే స్థానిక సమస్యలపై పోరాడతానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో స్థానిక నాయకులు ఆదాడ సన్యాసిరావు పాల్గొన్నారు.

పోర్టు నుంచి ఎంతో మంది కళాకారులు

ప్రజాశక్తి -మాధవధార : విశాఖ పోర్టు నుంచి ఎంతో మంది కళాకారులు తయారయ్యారని విశాఖపట్నం పోర్టు అథారిటీ రిటైర్డ్ ట్రాఫిక్ మేనేజర్ జయదేవ్ వందనం పేర్కొన్నారు. కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని హార్బర్ అండ్ పోర్టు పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యాన సీతా రామ కల్యాణ మండపంలో శ్రీకృష్ణ రాయబారం పద్య నాటకాన్ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కళాకారులకు పోర్టు ఆర్థిక సహాయం అందజేస్తుందన్నారు. అనంతరం ప్రముఖ రంగస్థల నటులు, దర్శకులు శివప్రసాద్‌ను సన్మానించారు. హార్బర్ అండ్ పోర్టు పింఛన్‌దారుల సంఘం అధ్యక్షులు చౌదరి అప్పారావు మాట్లాడుతూ, కళాకారులను గుర్తించి సహాయ సహకారాలు అందజేస్తున్న విశాఖపట్నం పోర్టు యాజమాన్యానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ, పోర్టు అసిస్టెంట్ డిప్యూటీ మేనేజర్ జి.కృష్ణారావు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

బిహెచ్‌పివిలో పల్లా ప్రచారం

ప్రచారం చేస్తున్న పల్లా శ్రీనివాసరావు

ప్రజాశక్తి -గాజువాక : బిహెచ్‌పివి ప్రాంతంలో గాజువాక కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు గురువారం ప్రచారం నిర్వహించారు. సైకిల్ గుర్తుపై ఓటువేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. బెల్ టిఎన్‌టియుసి ఆధ్వర్యాన జరిగిన ఈ ప్రచార కార్యక్రమంలో పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ, రాష్ట్రంలో వైసిపి అరాచక పాలనను అంతమొందించాలంటే రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కోరారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రం పదేళ్లు వెనక్కి పోయిందన్నారు. ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా శ్రీభరత్‌ను గెలిపించి విశాఖ అభివృద్ధికి బాటలు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్.సాహు, టివిఎన్.రాజు, కంచిపాటి ప్రకాష్, ఎ.శ్రీను, రవీంద్రబాబు, శ్రీరామ్‌మూర్తి, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటా వివి లక్ష్మీనారాయణ ప్రచారం

ప్రజాశక్తి-సీతమ్మధార : జై భారత్ నేషనల్ పార్టీ అధ్యక్షుడు, ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి వివి. లక్ష్మీనారాయణ గురువారం ఉదయం అక్కయ్యపాలెంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతి ఒక్కరినీ స్వయంగా కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తాను గెలిస్తే సమస్యలు ఏ విధంగా పరిష్కారిస్తామనేది వివరించారు. ఉత్తమ నియోజకవర్గంగా గుర్తింపు తీసుకొస్తానని చెప్పారు. తాను అందరిలా ధన రాజకీయం చేయడానికి రాలేదని, నిజమైన నాయకులు ప్రజా సేవకులుగా ఎలా పనిచేయాలో చేసి చూపుతానని చెప్పారు. ముఖ్యంగా ప్రజల ఆస్తులకు హాని తలపెట్టే టైటిల్ యాక్ట్ చట్టాన్ని రద్దు చేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతానని చెప్పారు.

కప్పరాడ ప్రాంతంలోనూ ప్రచారం నిర్వహించారు. టార్చ్ లైట్ గుర్తుపై ఓటును వేసి గెలిపించాలని ఆయన కోరారు.

FORMAT C-1

(FOR CANDIDATE TO PUBLISH IN NEWSPAPERS, TV)

DECLARATION ABOUT CRIMINAL CASES

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in W.P. (Civil) No. 536/2011 (Public Interest Foundation & Ors. Vs Union of India and Anr.)

Name and address of Candidate : RAMESH NAIDU PETCHETTI, D.No.1-189, Pydiwada Agraharam, Asakapalle, Sabbavaram Mandal, **Anakapalle-531001, Andhra Pradesh**
Name of the Political Party : NAVRANG CONGRESS PARTY
Name of the Election: GENERAL ASSEMBLY ELECTIONS
Name of the Constituency : 31 - PENDURTHI ASSEMBLY

I, **Mr. Ramesh Naidu Petchetti** (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents :

(a)	FIR No. with name and address of Police Station concerned	FIR No: 141/2021, Sabbavaram Police Station,	FIR No: 451/2019, the Sub-Inspector of Sabbavaram Police Station,
(b)	Case No. with Name of the Court	CC-613/2022, II Additional Civil Judge cum XII Additional Metropolitan Megistrate Anakapalli.	CC 1054/2022, II Additional Civil Judge cum XII Additional Metropolitan Megistrate Anakapalli.
(c)	Section(s) of concerned Acts/Codes involved (give no. of the Section, e.g. Section ..... of IPC, etc.)	U/S 294, 323 R/W 34 of IPC	U/S 324, 511, 427, 506, 294 R/W 34 of IPC
(d)	Brief description of offence	1. Sings, recites of utters any obscene song, ballad or words in or near any public place. 2. Voluntarily causes hurt.	1) Voluntarily causing hurt by dangerious weapons. 2) Punishment for attempting to commit offences punishable with imprisonment for life or other imprisonment. 3) Whoever commits mischief and thereby causes loss or damages to the amount of Rs. 50 or upwards. 4) Criminal intimidation 5) Sings, recites or utters obscene song, ballad or words in or near any public place.
(e)	Whether charges have been framed (mention YES or NO)	YES	YES
(f)	If answer against (e) above is YES, then give the date on which charges were framed	Charges framed under section 294, 323, read with Section 34 of IPC	Charges framed under section 324, 511, 427, 506, 294, read with Section 34 of IPC
(g)	Whether any Appeal/ Application for revision has been filed against the proceedings. (Mention YES or NO)	No	No

(6) Cases of conviction

(i) I declare that I have not been convicted for any criminal offence. (Tick this alternative, if the candidate has not been convicted and write NOT APPLICABLE.

RAMESH NAIDU PETCHETTI

FORMAT C-1

(For candidate to publish in Newspapers, TV)

DECLARATION ABOUT CRIMINAL CASES

(As per the judgment dated 25" September, 2018, of Honourable Supreme Court in WP (Civil) No.536 of 2011(Public Interest Foundation & Ors.Vs.Union of India & Anr.)

Nameandaddressof candidate	:	**PALLA SRINIVASA RAO,** S/o. Simhachalam, D.No.9-1-177 High School Road, Gajuwaka Visakhapatnam-26.
Name of political party	:	**TELUGU DESAM PARTY**
(Independent candidates shouldwrite "Independent" here)		
Name of Election	:	**General Election to Legislative Assembly of Andhrpradesh, 2024**
Name of Constituency	:	**25-Gajuwaka Constituency**

I **PALLA SRINIVASA RAO**, a candidate for the above mentioned election, declare for public information, the following details about my criminal Antecedents:

(A) Pending Criminal Cases:

Sl. No.	Name of Court	Case No. And Dated	Status of Cases (s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1.	III ACMM Court Gajuwaka, Visakha patnam	**Crime No. 760/2020 of Gajuwak PS Vide CC. 888/ 2021**	Stay By High Court of A.P.	U/s 269 of IPC : Negligent act likely to spread infection of any diseases dangerous to life
2.	III ACMM Court Gaju waka, Visakha patnam	**Crime No. 745/2020 of Gajuwak PS Vide CC. 889/ 2021**	Stay By High Court of A.P.	U/s 269 : Negligent act likely to spread infection of any diseases dangerous to life U/s 271 : Disobedience to Quarantine Rule U/s 336 : Any act so reshly or negligently as to endanger human life or the personal safety of others
3.	CMM Court Visakha patnam	**Crime No. 259/2020 3 Town PS**	Stay By High Court of A.P.	U/s 143 : whoever is member of unlawful assembly U/s 283 : who ever by doing any act or by omitting to take order any property in his possession or under his charges causes danger, obstructions or injurning to any person in any public way or public line off navigations. 353 : Assault or use of criminal force to deter public servant from discharge of his duty

(B) Details about cases of conviction for criminal offences.

Sl No	Name of Court & date(s)of order(s)	Description of offence(s) & Punishment imposed	Maximum Punishment Imposed
1	Not Applicable	Not Applicable	Not Applicable

sd/- PALLA SRINIVASA RAO,
25-Gajuwaka Constituency

ప్రజాశక్తి
www.prajasakti.com
విశాఖ, అనకాపల్లి
శుక్రవారం
3 మే 2024

కలం మాట



మంచి..చెడు ఎన్నికలు ఎలా.?

మంచి మౌనంగా నిల్చొని చూస్తుంటే
చెడు రాజ్యమేలదా? ఓ మంచి మానవుడా !

విలువైన ఓటుహక్కును వినియోగించు
విపరీతమైన మోసగాళ్లను వెంటనే ఓడించు

మీ కోసమే మంచి చేసేవారిని
మెజారిటీ ఓట్లతో గెలిపించు

ఒట్టిమాటలు చెప్పే వారికంటే
గట్టిమేలు చెయ్యగల వారినే ఎన్నుకోండి

మంచి చెడుల ఎన్నిక మీ చేతిలోనే వుంది
ముందుచూపు గల ఓటరు మహాశయా!

పాలల్లో నీళ్ళు కలిసిపోయిన చందాన
మంచివారితో చెడ్డవారు కలిసిపోయిన నేడు

మంచి చెప్పి, చెడ్డ పనులు చేసేవారిని
కనిపెట్టుట కష్టమేకదా సామాన్య జనులకు !

అరక్షణం ఆలోచిస్తే నిజం నీకేబోధపడదా ?
అదంతా నాకెందుకని నిరాశ అసలే వద్దు !

– కింతలి సన్యాసిరావు,
విశాఖపట్నం
మొబైల్ : 99085 35185

జోరుగా వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి గణేష్ ప్రచారం

25వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వైసిపి అభ్యర్థి ఉమాశంకర్ గణేష్

ప్రజాశక్తి- నర్సీపట్నం టౌన్ : నర్సీపట్నం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పెట్ల ఉమాశంకర్ గణేష్ గురువారం నర్సీపట్నం మున్సిపాలిటీ 25వ వార్డులో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ముందుగా నూకాలమ్మ తల్లి ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని అనంతరం వార్డు నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ, గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఎన్నో సంక్షేమం పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. మళ్లీ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగాలంటే జగన్ ను సీఎం చేయాలని కోరారు. మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింతకాయల సన్యాసి పాత్రుడు, మున్సిపల్ చైర్ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మీ, వైస్ చైర్మన్లు కోనేటి రామకృష్ణ, తమరాన అప్పలనాయుడు, వార్డు ఇన్‌చార్జ్ దేవత అరుణ, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

నర్సీపట్నంలో..గెలుపెవరిదో..?

- సిట్టింగ్ స్థానాన్ని నిలబెట్టుకునేందుకు వైసిపి కసరత్తు
- పూర్వ వైభవానికి టిడిపి ఆరాటం
- పుంజుకున్న కాంగ్రెస్
- ఎన్నికల అజెండాలో స్థానిక సమస్యలు

అనకాపల్లి జిల్లాలో నర్సీపట్నం అసెంబ్లీ నియోజకవర్గంలో రాజకీయం రసవత్తరంగా సాగుతోంది. తాజా ఎన్నికల్లో ఇక్కడి సమస్యలే గెలుపును ప్రభావితం చేస్తాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్లు ఎవరివైపు మొగ్గు చూపుతారనేది ఆసక్తికరంగా మారింది. అధికార వైసిపి, విపక్ష టిడిపి కూటమి, కాంగ్రెస్ అభ్యర్థుల మధ్య పోటీ ఉండగా విజయం ఎవరిని వరిస్తుందనేది చెప్పడం అంత సులువు కాదనే అభిప్రాయం వ్యక్తమౌతోంది. అన్ని పార్టీలు ప్రతిష్టాత్మకంగా భావించే నర్సీపట్నంలో ప్రస్తుతం వాడీవేడిగా పరస్పర ఆరోపణలు, పోటాపోటీ చేరికలతో, విస్తృత ప్రచారాలతో రాజకీయ వాతావరణం వేడెక్కింది.

– ప్రజాశక్తి – నర్సీపట్నం టౌన్

చారిత్రకంగా ఎంతో ప్రాధాన్యత ఉండి, ఉమ్మడి విశాఖ ఏజెన్సీకి ముఖద్వారమైన నర్సీపట్నం 1955లో ద్విసభ నియోజకవర్గంగా ఆవిర్భవించింది. ఈ నియోజకవర్గంలో నర్సీపట్నం, నాతవరం, గొలుగొండ, మాకవరపాలెం మండలాలున్నాయి. నియోజకవర్గంలో కాంగ్రెస్, టిడిపిలు తొలిరోజుల్లో పట్టునిరూపించుకోగా, వైసిపి ఆవిర్భావం తర్వాత ఒక ఓటమి, మరో గెలుపుతో నేను సైతం అన్నట్లు ఉంది. తొలిరోజుల్లో తంగేడు రాజులు, అయ్యన్నపాత్రుడు కుటుంబీకులు మధ్య నువ్వానేనా అన్నట్లు పోటీ ఉంది. 1955లో ద్విసభ నియోజకవర్గంగా జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఎం.పోతురాజు, ఆర్ఎస్ఎన్.రాజు విజయం సాధించారు. 1962లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఆర్ఎస్ఎన్.రాజుపై ఆర్.లత్సాపాత్రుడు ఇండిపెండింట్‌గా గెలుపొందారు. 1967, 1972 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఆర్ఎస్ఎన్.పాత్రుడు ఇండిపెండెంట్ అభ్యర్థి ఆర్ఎల్.పాత్రుడు, భోళెం గోపాత్రుడు(జనతా)లపై గెలుపొందారు. 1978లో భోళెం గోపాత్రుడు కాంగ్రెస్ నుంచి పోటీకి దిగి విజయం సాధించాడు. 1983లో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తర్వాత ఆ పార్టీ హవా కొనసాగింది. 1983, 1985 ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి చింతకాయల అయ్యన్నపాత్రుడు కాంగ్రెస్ అభ్యర్థులు ఆర్ఎస్ఎన్.రాజు, వేచలపు శ్రీరామ్మూర్తిలపై విజయం సాధించారు. 1989 ఎన్నికల్లో మాజీ మంత్రి తంగేడుకు చెందిన సూర్యనారాయణరాజు కుమారుడు కృష్ణమూర్తిరాజు చేతిలో ఓడిపోయిన అయ్యన్నపాత్రుడు 1994లో జరిగిన ఎన్నికల్లో తిరిగి అదే కృష్ణమూర్తిరాజుపై విజయం సాధించారు. 1996లో నర్సీపట్నం అసెంబ్లీలో జరిగిన ఉప ఎన్నికల్లో వేచలపు శ్రీరామ్మూర్తి తెలుగుదేశం పార్టీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. అప్పట్లో అయ్యన్నపాత్రుడు ఎంపీగా పోటీ చేయాల్సి వచ్చింది. 1999, 2004 ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి అయ్యన్నపాత్రుడు కాంగ్రెస్ అభ్యర్థి రామచంద్రరావు, ఇండిపెండెంట్ నారాయణరాజులపై వరుస విజయాలు సాధించారు. అయితే 2009లో కాంగ్రెస్ అభ్యర్థి బోళెం ముత్యాలపాప చేతిలో అయ్యన్న ఓటమి పాలయ్యారు. 2014 ఎన్నికల్లో అపుడే ఆవిర్భవించిన వైసిపి తరపున సినీ దర్శకుడు పూరీ జగన్నాథ్ సోదరుడు పెట్ల ఉమాశంకర్ గణేష్ పోటీచేయగా అతనిపై గెలుపొందిన అయ్యన్న, 2019లో అదే వైసిపి అభ్యర్థి గణేష్ చేతిలో ఓటమి చెందారు.

నర్సీపట్నం నియోజకవర్గంలో 1983 నుంచి ఇప్పటివరకు తొమ్మిదిసార్లు పోటీచేసిన అయ్యన్న ఆరు పర్యాయాలు గెలుపొంది, ఐదుసార్లు మంత్రిగా పనిచేసిన అనుభవం ఉంది. ఇపుడు పదోసారి బరిలో నిలిచారు తాజా ఎన్నికల్లో వైసిపి అభ్యర్థిగా గణేష్, టిడిపి అభ్యర్థిగా అయ్యన్నపాత్రుడుతోపాటు ఇండియా ఫోరం బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థిగా రుత్తల శ్రీరామ్మూర్తి పోటీచేస్తున్నారు. తాజా ఎన్నికల్లో ప్రచారం నువ్వానేనా అన్నట్లు సాగుతుండగా, గెలుపు ఎవరిని వరిస్తుంది, నర్సీపట్నం పీఠం ఎవరికి దక్కుతుందనేది సర్వత్రా ఆసక్తి నెలకొంది.



పోటాపోటీగా ప్రచారాలు

సిటింగ్ ఎమ్మెల్యే గణేష్ తరపున అతని సోదరుడు సినీ నటుడు సాయిరామ్‌శంకర్, గణేష్ సతీమణి కళావతి ప్రచారంలో దూసుకుపోతున్నారు. అయ్యన్నపాత్రుడు కూడా ఈసారి ఎన్నికల్లో ఎలా అయినా గెలవాలని గట్టి ప్రయత్నం చేస్తున్నారు. ఆయన సతీమణి పద్మావతి, కుమారులు విజయ్, రాజేష్, కోడళ్లంతా తలో వైపు విస్తృతంగా ప్రచారాలు చేస్తున్నారు. ఇక ఇండియా ఫోరం బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి రుత్తల రామ్మూర్తి తరపున కాంగ్రెస్‌తోపాటు సిపిఎం, సిపిఐ, ప్రజాసంఘాల నాయకులు ప్రచారం సాగిస్తున్నారు.

అసంపూర్తిగా ఉన్న నర్సీపట్నం మెయిన్‌రోడ్డు

సమస్యలు తీరుస్తామని భరోసా ఇచ్చేవారికే ఛాన్స్!

నర్సీపట్నం నియోజకవర్గంలో అనేక సమస్యలు తిష్టవేసి ఉన్నాయి దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న వీటిపై భరోసా ఇచ్చేవారికి గెలుపు అవకాశాలు ఉంటాయని పలువురు భావిస్తున్నారు. నియోజకవర్గంలో పలుచోట్ల రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. వీధిదీపాలు కరువయ్యాయి. పారిశుధ్యం కొరవడింది. అర్ధాంతరంగా ఆగిపోయిన ప్రధాన రోడ్డు విస్తరణ, గృహప్రవేశాలకు నోచుకోని టిడ్కో ఇళ్లు, నర్సీపట్నం కేంద్రంగా ఐటిడిఎ ఏర్పాటు హామీ, తాండవ ప్రాజెక్టు గేట్లు మరమ్మతులు వంటి సమస్యలపై పదేళ్లుగా కొనసాగిన నిర్లక్ష్యం ఈసారి ప్రజలను ఆలోచింపజేస్తోంది. టిడిపి, వైసిపి ప్రభుత్వాల హయాంలో నియోజకవర్గంలోని ప్రధాన సమస్యలు పరిష్కారం కాలేదని వారు వాపోతున్నారు.

నర్సీపట్నం బరిలో ఉన్న ప్రధాన పార్టీల అభ్యర్థులు

చింతకాయల అయ్యన్నపాత్రుడు (టిడిపి) | పి. ఉమాశంకర్‌గణేష్ (వైసిపి) | రుత్తల శ్రీరామ్మూర్తి (కాంగ్రెస్)

దశమికొండలో సిపిఎం ప్రచారం

ప్రచారంలో పాల్గొన్న సిపిఎం గాజువాక ఎమ్మెల్యే అభ్యర్థి జగ్గునాయుడు

ప్రజాశక్తి -గాజువాక : జివిఎంసి 70వ వార్డు దశమకొండ, చిట్టినాయుడు కాలనీ, చట్టివానిపాలెం కాలనీ ప్రాంతాల్లో ఇండియా ఫోరం బలపరిచిన సిపిఎం గాజువాక ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.జగ్గునాయుడు గురువారం విస్తృతంగా పర్యటించి, ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కాలనీల్లో అపరిష్కృతగా ఉన్న ఇనాం భూసమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అద్దింట్లో ఉన్నవారికి సొంతంగా ఇళ్లస్థలాలు, ఇళ్ల మంజూరుకు పోరాటం చేస్తానన్నారు. రోడ్లు, డ్రైనేజీ, కాలుష్యం ఇతర సమస్యల పరిష్కారానికి ఎప్పటి మాదిరిగానే సిపిఎం అండగా ఉండి ఉద్యమిస్తుందని భరోసానిచ్చారు. ప్రచారంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.పద్మ, జిల్లా కమిటీ సభ్యుడు ఎం.సుబ్బారావు, దశమకొండ శాఖ కార్యదర్శి పి కోటేశ్వరరావు, వై.మంగ జ్యోతి, ఫోరం పార్టీల శ్రేణులు పాల్గొన్నారు

బిజెపితో జత కట్టాక ఉక్కు రక్షణ బూటకం

29వ వార్డులో ఎన్నికల ప్రచారంలో వాసుపల్లి

ప్రజాశక్తి-విశాఖ కలెక్టరేట్ : విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను అమ్మకానికి పెట్టిన బిజెపితో పొత్తుపెట్టుకుని, నేడు ఎన్నికల్లో లబ్ధి కోసం దాన్ని పరిరక్షిస్తామని టిడిపి ఎంపీ అభ్యర్థి శ్రీభరత్, జనసేన అధినేత పవన్‌కల్యాణ్ చెప్పడం విడ్డూరంగా ఉందని విశాఖ దక్షిణ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్‌కుమార్ ఎద్దేవా చేశారు. గురువారం 29వ వార్డు వైసిపి అధ్యక్షుడు పీతల వాసు ఆధ్వర్యంలో ఊటగెడ్డ నుంచి గ్రాండ్ హెరిటల్ బ్యాక్ సైడ్, జిల్లా పరిషత్తు, అమెరికన్ ఓల్డ్ ఏజ్ హోం, వెంకటేశ్వర నగర్, తదితర ప్రాంతాల్లో ఇంటింటా ముమ్మర ప్రచారం నిర్వహించారు. చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దోచుకోవడం దాచుకోవడమే పనిగా పెట్టుకున్న చంద్రబాబు బూటకపు మాటలను జనం నమ్మరని, ఈ వార్డులోని యాదవులంతా వైసిపికి అండగా ఉన్నారన్నారు.

మేనిఫెస్టోను చిత్తు కాగితంలా చూసే చంద్రబాబుకు, పవిత్ర గ్రంథంగా భావించే జగన్‌కు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలు గ్రహించారన్నారు. వైసిపిని గెలిపిస్తే విశాఖను పరిపాలన రాజధ అంతర్జాతీయ స్థాయినగరంగా తీర్చిదిద్దుతామన్నారు.ప్రచారంలో క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ జాన్ వెస్లీ, రాష్ట్ర రెల్లి కార్పొరేషన్ చైర్మన్ వడ్డాది మధుసూదనరావు, స్థానిక నాయకులు కనకాల ఈశ్వర్, నీలాపు లక్ష్మి, కోరాడ సురేష్, బెవర మహేశ్, బుల్లెట్ రవి, అడపా శివ, తమ్మినేని శ్రీనివాస్, బొండాడ వెంకటరావు, బీచ్ రమణ, ఎలమంచిలి సంతోష్, గండి అప్పలరాజు, డొప్ప సూరి, ఎర్ర బుజ్జి, జయంతి, మహేశ్వరి, కమల, భారతి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న టిడిపి ఎంపీ అభ్యర్థి శ్రీభరత్

ఎంపీగా నెగ్గితే విశాఖలో లక్ష ఉద్యోగాలు

- టిడిపి విశాఖ ఎంపీ అభ్యర్థి ఎం.శ్రీభరత్

ప్రజాశక్తి- కలెక్టరేట్: విశాఖ ఎంపీ అభ్యర్థిగా పోటీచేస్తున్న తనను గెలిపిస్తే విశాఖలో ఒక లక్ష ఉద్యోగాలు చూపిస్తానని టిడిపి, బిజెపి, జనసేన కూటమి బలపరిచిన టిడిపి పార్లమెంట్ అభ్యర్థి ఎం. శ్రీభరత్ యువతకు భరోసానిచ్చారు. గురువారం టిడిపి కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ మహానాడులో ప్రకటించిన మినీ మేనిఫెస్టోకు అదనంగా మరికొన్ని పథకాలను కలిపి, పేదలకు అన్ని తరగతుల ప్రజలకు ఉపయోగపడేలా కూటమి మేనిఫెస్టో రూపొందిందన్నారు. ఏప్రిల్ నుంచి సామాజిక పింఛన్లు నెలకు రూ.నాలుగు వేలు, వికలాంగ పింఛను రూ.ఆరు వేలు ఇస్తామన్నారు.

అభివృద్ధి, సంక్షేమం రెండింటినీ కొనసాగిస్తూ, రాష్ట్ర ఆదాయాన్ని పెంచే మార్గాలు చూపిస్తామన్నారు. జాతీయ ప్రాజెక్టు పోలవరం పూర్తి, ఫీజు రీయింబర్స్‌మెంట్ కొనసాగింపు, యథాతథంగా విద్యుత్ ఛార్జీలు వంటివి కొనసాగిస్తామన్నారు. భూమిపై యాజమాన్య హక్కును ప్రశ్నార్థకం చేయడంతోపాటు, న్యాయవ్యవస్థను నిర్వీర్యం చేసేలా ఉన్న దుర్మార్గమైన ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను రద్దు చేయడం,కొనసాగించడం వంటి ప్రజాప్రయోజనకర చర్యలు చేపడతామన్నారు.

టిడిపి విశాఖ జిల్లా అధ్యక్షుడు గండి బాబ్జీ మాట్లాడుతూ ప్రధానమైన హామీలన్నింటినీ అటకెక్కించిన సీఎం జగన్, వైసిపి నేతలు, మేనిఫెస్టోలోని 98 శాతం హామీలను అమలు చేశామని సిగ్గులేకుండా ప్రచారం చేసుకుంటున్నారన్నారు. ఆశాలు, కాంట్రాక్ట్ వర్కర్లను ఓట్ల కోసం మభ్యపెడుతున్నారని ఆరోపించారు. సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళతామన్నారు. కూటమి అధికారంలోకి వస్తే రూ.లక్ష కోట్లు ఎస్‌సి, ఎస్‌టిలకు ఖర్చు చేస్తామన్నారు ఆరోగ్యశ్రీ వైద్యసాయం రూ.25 లక్షలు, డ్వాక్రా సంఘాలకు రూ.10 లక్షల రుణాలు ఇస్తామన్నారు.

దేశ భవిష్యత్తుకు ఇండియా అభ్యర్థులను గెలిపించాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : దేశ, రాష్ట్ర భవిష్యత్తు కోసం సిపిఎం, సిపిఐ, ఆమ్ ఆద్మీ (ఇండియా వేదిక) పార్టీలు బలపర్చిన కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని అనకాపల్లి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఐఆర్.గంగాధర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అనకాపల్లి పట్టణంలోని శ్రీరామ్ నగర్, బర్మా కాలనీ ప్రాంతాల్లో గురువారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హెూదా ఇస్తుందని చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దాసరి సంతోష్, కట్టమూరు నూకప్పారావు, సనేద గజ్జాలు, ఎగ్గాడ భాస్కర్, అవినాష్ ఇళ్ళ, గంట్యాడ సత్తిబాబు, కొల్లి సత్యారావు, నందికి విజయకుమార్ పాల్గొన్నారు.

మునగపాక : అనకాపల్లి పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి వేగి వెంకటేష్ మండలంలోని నాగులాపల్లి గ్రామంలో ఎమ్మెల్యే అభ్యర్థి తనకాల అనంత నర్సింగరావుతో కలిసి గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. యలమంచిలి నియోజకవర్గం కాంగ్రెస్ హయాంలోనే అభివృద్ధి చెందిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పోలమేరశెట్టి ఆదిమూర్తి, రాహుల్, తుక్కా రమణ, కాళ్ల సత్యనారాయణ, గున్నబాబు, సిపిఐ నాయకులు మల్ల మాధవరావు, సిపిఎం నాయకులు వివి శ్రీనివాసరావు, ఎస్ బ్రహ్మాజీ పాల్గొన్నారు.

చోడవరం : మండలంలోని గోవాడ, అంబేరుపురం గ్రామాల్లో కాంగ్రెస్ అభ్యర్థి జగతా శ్రీనివాసరావు వామపక్ష పార్టీల నాయకులతో కలిసి గురువారం ఇంటి ఇంటి ప్రచారం నిర్వహించారు. గోవాడలో ఉపాధి హామీ కూలీలను కలిసి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ప్రజలకు తెలియజేసి హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శనివాడ నూకరాజు, సిపిఎం డివిజన్ నాయకులు ఎస్వి.నాయుడు, ఇ.చిరంజీవి ఇండియా ఫోరం పార్టీల శ్రేణులు పాల్గొన్నారు.

- విస్తృతంగా కాంగ్రెస్ అభ్యర్థుల ప్రచారం

మునగపాకలో ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వెంకటేష్

మధురవాడలో ముత్తంశెట్టి ప్రచారం

ప్రజాశక్తి -మధురవాడ : జివిఎంసి 7,8 వార్డుల పరిధిలోని పాత మధురవాడ మెట్ట, వుడాకాలనీ ప్రాంతాల్లో స్థానిక కార్పొరేటర్ లొడగల అప్పారావు ఆధ్వర్యంలో గురువారం భీమిలి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు ముమ్మరంగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా పాత మధురవాడలో సమస్యలు అడిగి తెలుసుకున్నారు.అభివృద్ధి, సంక్షేమంపై ఆరా తీశారు ఈ సందర్భంగా కాలనీకి చెందిన 50 మంది ముత్తంశెట్టి సమక్షంలో వైసిపిలో చేరగా, వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రచారంలో ఆయా వార్డుల వైసిపి అధ్యక్షులు పోతిన శ్రీనివాసరావు, పోలినాయుడు, సింహాచలం దేవస్థానం డైరెక్టర్ పిల్లా కృష్ణమూర్తి పాత్రుడు పాల్గొన్నారు.

పాత మధురవాడలో ప్రచారం చేస్తున్న ముత్తంశెట్టి

చిత్ర లేఖనంపై శిక్షణ

ప్రజాశక్తి-చోడవరం : వేసవి శిక్షణలో భాగంగా చోడవరం చిత్రకళా నిలయం ఆధ్వర్యంలో చిత్రలేఖనంపై శిక్షణ ఇవ్వనున్నట్లు నిలయం నిర్వాహకులు బి సూర్యనారాయణ తెలిపారు. మే నెలలో పూర్తిగా శిక్షణా ఉంటుందని, 1వ తరగతి నుండి డిగ్రీ వరకు చదువుకునే విద్యార్థులు ఇందులో పాల్గొనవచ్చని పేర్కొన్నారు. చిత్రలేఖనం, పెయింటింగ్స్‌పై ప్రత్యేక శిక్షణ ఉంటుందన్నారు. చోడవరం పిల్లవారి తోట, జాన్ మాస్టర్ చర్చి వద్ద చిత్రకళా నిలయంలో ఈ శిక్షణ ఉంటుందని తెలిపారు.

ఘనంగా పరదేశమ్మ పండగ

ప్రజాశక్తి -కె.కోటపాడు : మండలంలోని చౌడువాడ గ్రామంలో గురువారం పరదేశమ్మ పండగను ఘనంగా నిర్వహించారు. ఐదేళ్లకు ఒకసారి జరిగే పండగ కావడంతో గ్రామ ప్రజలతోపాటు పరిసర ప్రాంత ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి పూజలు చేశారు. మధ్యాహ్నం అమ్మవారి ఆలయం వద్ద పలు సాంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సర్పంచి దాడి ఎరుకు నాయుడు, విశాఖ డెయిరీ డైరెక్టర్ సుందరపు గంగాధర్, సుగర్ ఫ్యాక్టరీ మాజీ డైరెక్టర్ రాజి శ్రీనివాసరావు, పెద్దలు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

ప్రజాశక్తి - కశింకోట : మండలంలోని తాళ్లపాలెం సెక్షన్ పరిధి, 33 కెవిఐ మాకవరపాలెం ఫీడర్ వర్క్ కారణంగా 33/11 కెవి కన్నూరుపాలెం సబ్ స్టేషన్ పరిధిలోని శుక్రవారం ఉదయం 7 నుండి మధ్యాహ్నం 12 గంటలకు వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఇపిడిసిఎల్ ఇఇ రామకృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కన్నూరుపాలెం సబ్‌స్టేషన్ పరిధిలోని కన్నూరు పాలెం, తీడ, చరకం, సుందరయ్యపేట, జీ .భీమవరం, అచ్చెర్ల, మోస్సిపేట, భీమబోయనపాలెం, రామన్నపాలెం గ్రామాలు ఇందుకు సహకరించాలని కోరారు.

సంక్షేమ పథకాల పేరుతో మోసం

ప్రజాశక్తి-దేవరాపల్లి : సంక్షేమ పథకాల పేరుతో రాజకీయ పార్టీలు ప్రజలను మోసం చేస్తున్నారని నియోజకవర్గం రిక్షా కార్మిక సంఘం అధ్యక్షులు గరికిన ఎల్లారావు అన్నారు. మండల కేంద్రంలోని ఏఐటియుసి కార్యాలయంలో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో గెలవడానికి ఏవేవో సంక్షేమ పథకాలు ఇస్తామని మేనిఫెస్టో విడుదల చేస్తున్నాయని, ఆ భారాలన్నీ మధ్య తరగతి ప్రజలపైనే వేస్తున్నాయని ఆరోపించారు. ప్రజలకు సేవ చేయాలని దృక్పథం ఉంటే ప్రతి వస్తువుపైనా రాయితీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల అధ్యక్షులు రాయ సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా సాయికృష్ణ

ప్రజాశక్తి- మునగపాక : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా మునగపాక గ్రామానికి చెందిన కర్రి సాయికృష్ణ నియమితులయ్యారు. ఈ మేరకు స్థానిక టిడిపి కార్యాలయంలో గురువారం సాయికృష్ణ విలేకరులతో మాట్లాడుతూ బుధవారం రాత్రి తనకు ఉత్తర్వులను అందినట్లు చెప్పారు. గతంలో టిడిపి విద్యార్థి విభాగం నియోజకవర్గ అధ్యక్షునిగా, జిల్లా అధ్యక్షునిగా, రాష్ట్ర ఉపాధ్యక్షునిగా, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా 15 ఏళ్ల నుండి పార్టీకి ఎనలేని సేవలు చేసిన తనకు ఈ అవకాశం కల్పించినట్లు చెప్పారు.

FORMAT C-1

(For candidate to publish in Newspapers, TV)

DECLARATION ABOUT CRIMINAL CASES

(As per the judgment dated 25" September, 2018, of Honourable Supreme Court in WP (Civil) No.536 of 2011(Public Interest Foundation & Ors.Vs.Union of India & Anr.)

Nameandaddressofcandidate : **ANITHA VANGALAPUDI,** D.NO:11-142, Plot No: 21, Krrish Township, Nakkapalli Village and Mandalam, Anakapalli District, Andhra Pradesh-531081

Name of political party : **TELUGU DESAM PARTY**

Name of Election : **AP General Elections – 2024**

Name of Constituency : **33-Payakaraopeta Assembly Constituency**

I **Anitha Vangalapudi**,acandidatefor the above mentioned election, declare for public information the following details about my criminalantecedents:

Sl. No.	Name of Court	Case No. And Dated	Status of Cases (s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1		FIR No. 434/202323/ 07/2023 Nandigama (PS) 14th Metropolitan Magistrate, Nandigama	Under Investigation	U/Sec.143,451,452,323,354,509,506 r/w 149 IPCAnitha Vangalapudi along With Other Accused broke the lock of the House gate and shouted loudly. They entered the house illegally by yelling and shouting horrible things
2		FIR No. 51/202216/03/ 2022 Nakkapalli (PS) Anakapalli District	Under Investigation	U/Sec.448, 341 r/w 34 IPCAnitha Vangalapudi Along With Other Accused Conducted Dharna in front of Vempadu toll plaza, entered on NH-16 road toll fee booths with screams and obstructed the vehicles which are came from Tuni towards Visakhapatnam.
3	Special Sessions Judge for Trail of Offences Under SC and ST (POA) Act. Cum IV ADJ Kadapa	Spl.S.C.N.O. 26/2022 31-03-2022 Adjournment Dt:-28/05/24	Call With MPs— Discharge Petition Pending	U/Sec.143,341,120(B),228(A) r/w149 SC,ST (POA) ACT 1989 3(1)(r)(s) Anitha Vangalapudi (A2) Along With Other Accused Conducted Dharna in front of Pulivendula Dy. SP Office and Arranged Press meet at R&B Guest House without Prior Permission about the Death of Nagamma who is SC Candidate on 19-12-2020
4		FIR No. 293/ 202124/11/2021	The Hon'ble High Court Issues Order in CP No. 6857 of 2021, directing the investigation officer to follow the processor under section 41 A CRPC2) Under Investigation on	U/Sec.188, 353, 153a, 505, 504, 269, 270 r/w 34 IPC, 3 PA-1922, 3EDA 1897, 51(b) DMA-2005, 30 PA-1861The accused and 16 others obstructed the police while discharging their duties and insulted police department and create fear, alarm to the public without following precautions. and disobey the promulgated by the police
5	JFCM Court Tuni, East Godavari District	FIR No:104/2021 Dt:09/07/2021 CC: 04/202327/01/ 2023	Charge Sheet Field and Pending Trail	U/Sec.188, 269, 270 IPCThe Accused and Others Violated the orders Promulgated by the Govt. with Regards to COVID and Negligently By Doing the Act. Know to be likely to Spread Infections of any Disease Dangerous to Life
6		FIR No. 503/2020, 12/05/20203 Town Police Station Visakhapatnam	Under Investigation	U/Sec.188, 269, 271 r/w 34 IPCThe Accused and 15 others violated the orders Promulgated by the Govt. with Regards to COVID and Negligently By Doing the Act. Know to be likely to Spread Infections of any Disease Dangerous to Life
7	VII SPL Magistrate Court- Visakhapatnam	CC:320/2019 16-04-2019 Adjournment Dt:-09/05/2024	Stay	Punishable Under Sec 138 and 142 Negotiable Instruments Act. And Section 190(1)(a) and 200 Cr.P.CThe complainant has initiated legal proceedings under sec 138 and 142 of the Negotiable Instruments Act, Alleging false claim. This matter is currently pending

తరువాయి 7లో..

(B) Details about cases of conviction for criminal offences.

Sl No	Name of Court & date(s)of order(s)	Description of offence(s) & Punishment imposed	Maximum PunishmentImposed
1	Not Applicable	Not Applicable	Not Applicable
2	Not Applicable	Not Applicable	Not Applicable
3	Not Applicable	Not Applicable	Not Applicable
4	Not Applicable	Not Applicable	Not Applicable
5	Not Applicable	Not Applicable	Not Applicable
6	Not Applicable	Not Applicable	Not Applicable
7	Not Applicable	Not Applicable	Not Applicable

sd/- ANITHA VANGALAPUDI
33-Payakaraopeta Assembly Constituency

సిఎం రమేష్‌లా దోపిడీలు చేయలేదు

-స్థానికేతరులు ఓడిపోవడం ఖాయం
-వైసిపి ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడు

ప్రజాశక్తి-అనకాపల్లిడెస్క్:అనకాపల్లి లోక్‌సభ పరిధిలోని ప్రజలు స్థానికేతరులను ఓడించడం ఖాయమని ఉపముఖ్యమంత్రి, అనకాపల్లి వైసీపీ ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడు అన్నారు. గురువారం నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ తో కలిసి మీడియాతో మాట్లాడారు. గతంలో ఇక్కడ పోటీ చేసిన స్థానికేతరులైన నూకారపు సూర్యప్రకాశరావు, అల్లు అరవింద్‌లను ఓడించిన చరిత్ర ఉందన్నారు. బిజెపి అభ్యర్థి సీఎం రమేష్ ను కూడా ఓడిస్తారని చెప్పారు. సీఎం రమేష్‌లా తాను బ్యాంకులను మోసం చేయలేదని, దోపిడిలు చేయలేదన్నారు. టీడీపీ శాసనసభ అభ్యర్థులు డబ్బుల కోసం రాయలసీమ నుంచి వచ్చిన సీఎం రమేష్‌కు సాగిలపడ్డారని ఆరోపించారు. అయ్యన్నపాత్రుడు వంటి సీనియర్ నాయకుడు సైతం స్థానికులకే టికెట్ అంటూ పెద్ద పెద్ద డైలాగులు మాట్లాడి, డబ్బు కోసం రమేష్‌కు లొంగిపోయారని ఎద్దేవా చేశారు. రెండు దఫాలు రాజ్యసభ సభ్యుడుగా ఉన్న సీఎం రమేష్, ఏనాడు విశాఖ స్టీల్ ప్లాంట్ గురించి మాట్లాడలేదని, ఉత్తరాంధ్ర పై అసలు అవగాహన లేదన్నారు. రాష్ట్రానికి ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని సీఎం జగన్ మేనిఫెస్టో రూపొందించారన్నారు. ఈ ఎన్నికల్లో వైసీపీ ఘన విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో వైసీపీ అభ్యర్థి పెట్ల ఉమాశంకర్ గణేష్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ చింతకాయల సన్యాసిపాత్రుడు, గ్రంధాలయ సంస్థ చైర్మన్ కొండా రాజీవ్, వైసిపి అధ్యక్షులు ఏకా శివ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బూడి ముత్యాలనాయుడు

నేటి నుండి హోమ్ ఓటింగ్

ప్రజాశక్తి-నక్కపల్లి:పాయకరావుపేట నియోజకవర్గంలో అసెంబ్లీ ,పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి హెూమ్ ఓటింగ్ ప్రక్రియ నిర్వహించేందుకుగాను అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆర్వో గీతాంజలి తెలిపారు. గురువారం ఆమె మాట్లాడుతూ ఈనెల 3, 4, 5 తేదీలతో పాటు 7 ,8 తేదీల్లోనూ హెూమ్ ఓటింగ్ నిర్వహించనున్నామని తెలిపారు. సీనియర్ సిటిజన్స్ (85 సంవత్సరాలు దాటిన వారు), దివ్యాంగులు ఇంటి వద్ద ఓటింగ్ ప్రక్రియ నిర్వహిస్తామన్నారు. పాయకరావుపేట నియోజక వర్గంలో 217 మంది హెూమ్ ఓటింగ్‌కు దరఖాస్తు చేశారన్నారు. ఇప్పటికే దరఖాస్తులు తీసుకుని పరిశీలించి,ఆమోదించి జాబితా రూపొందించామన్నారు. సెక్టోరియల్ అధికారుల ఆధ్వర్యంలో భద్రత సిబ్బంది పర్యవేక్షణలో, హెూమ్ ఓటింగ్ చేపడతామన్నారు. వీరికి పోస్టల్ బ్యాలెట్లు అందజేస్తామన్నారు.రాజకీయ పార్టీల పోలింగ్ ఏజెంట్లు హాజరవుతారని, వీడియో చిత్రీకరణ ఉంటుందని వెల్లడించారు.

కూల్చి వేస్తున్న కార్యాలయం

ఉప ఖజానా కార్యాలయం కూల్చివేత

ప్రజాశక్తి -కోటవురట్ల:మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో శిథిలావస్థకు చేరుకున్న ఉపఖజానా కార్యాలయాన్ని కూల్చి వేశారు. సుమారు 50 సంవత్సరాల పాటు ఈ కార్యాలయం కోటవురట్ల, నాతవరం, మాకవరపాలెం మండలాలకు విశిష్ట సేవలు అందించింది. ప్రస్తుతం కార్యాలయం మండల పరిషత్ ఆవరణలో అద్దె భవనంలో కొనసాగుతుంది. కాగా కొత్త ఖజానా కార్యాలయానికి 60 లక్షలు మంజూరైనట్లు తెలిసింది. త్వరలో కార్యాలయం నిర్మాణ పనులు ప్రారంభిస్తామని నిర్వాహకులు తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-అనకాపల్లిడెస్క్: నర్సీపట్నం మండలం పెదబొడ్డేపల్లి 33/11 కేవీ, రోలుగుంట సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలో ఈ నెల 3న శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని పెదబొడ్డేపల్లి విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్ డీవీడీ.రామకృష్ణ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ లైన్, సబ్ స్టేషన్ లలో మరమ్మత్తుల కారణంగా ఉదయం 7 గంటల నుంచి 11.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తామన్నారు.వినియోగదారులు సహకరించాలని కోరారు.

13 మందికి కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు

ప్రజాశక్తి- ఆనందపురం : మండలంలోని ఆనందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం 13 మందికి కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు నిర్వహించారు. కెజిహెచ్ నుంచి వచ్చిన శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ బి.ఆనంద్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 13 మంది మహిళలకు శస్త్ర చికిత్సలు చేశారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి వైద్యాధికారులు డాక్టర్ ఎం.గంగునాయుడు, డాక్టర్ షేక్ షహనాజ్ సాధియా, సామాజిక ఆరోగ్య అధికారి పి.సాంబమూర్తి, ఆరోగ్య పర్యవేక్షకులు కృష్ణమోహన్, పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-గొలుగొండ:మండలంలోని లింగంపేట పంచాయతీ వైసీపీకి చెందిన మిడతాన సత్యనారాయణ, లక్ష్మీ, నీలవేణి, స్వామి, దేవి, సాయి, రాజేశ్వరి (వాలంటీర్)తో పాటు ఎనిమిది మంది టీడీపీలో చేరారు. ఈ మేరకు మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు సతీమణి పద్మావతి వీరికి పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గొలుగొండ మండల అధ్యక్షులు అడిగర్ల అప్పలనాయుడు, మండల నాయకులు గెడ్డం సత్యనారాయణ, ఆదపురెడ్డి గోపాలకృష్ణ, లింగంపేట మాజీ సర్పంచ్ పరవాడ అప్పలనాయుడు పాల్గొన్నారు.



పార్టీలోకి ఆహ్వానిస్తున్న పద్మావతి

న్యాయవాదులకు ఇళ్ల స్థలాలు ఇస్తాం

ప్రజాశక్తి- అనకాపల్లిడెస్క్: ఎన్డీఏ అధికారంలోకి వచ్చిన వెంటనే న్యాయవాదులకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని మాజీ మంత్రి, నర్సీపట్నం ఎన్డీఏ అభ్యర్థి చింతకాయల అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. గురువారం నర్సీపట్నం బార్ అసోసియేషన్ సభ్యులతో సమావేశమై మాట్లాడారు. ప్రస్తుతం ఉన్న కోర్టు సముదాయంలో రెండవ, మూడవ ఫ్లోర్ ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ మంత్రి అయ్యన్న

అనుమానాస్పదంగా వృద్ధురాలు మృతి

ప్రజాశక్తి-గొలుగొండ:మండలంలోని లింగంపేట పంచాయతీ తాళ్లచీడికాడ శివారులో జీడిమామిడి తోటలో వృద్ధురాలు అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. రామచంద్రపురం గ్రామానికి చెందిన అమ్మిరెడ్డి సూర్యం(60) ఎప్పటిలాగే జీడితోటలో పిక్కలు ఏరేందుకు వెళ్లింది. సాయంత్రం అయినప్పటికీ వృద్ధురాలు ఇంటికి రాక పోవడంతో అనుమానం వచ్చిన కుటుంబ సభ్యులు తోటలోకి వెళ్లి చూశారు. ఆమె మృతి చెంది ఉండటంలో కుటుంబ సభ్యులు కేడిపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో కేడిపేట ఎస్సై ఉపేంద్ర దర్యాప్తు ముమ్మరం చేశారు.

విచారణ చేపడుతున్న పోలీసులు

3, 4 వార్డుల్లో గంటా ప్రచారం

ప్రజాశక్తి -భీమునిపట్నం : స్థానిక టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గంటా శ్రీనివాసరావు గురువారం జివిఎంసి 3, 4 వార్డుల పరిధిలోని ఎగువపేట, గంటస్తంభం, గుప్తా వీధి, అప్పికొండ వీధి, కృష్ణా కాలనీ, గొల్లలపాలెం, చేపల తిమ్మాపురం గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి వార్డు కార్పొరేటర్ గంటా అప్పల కొండ, నాయకులు చురకల రమణ, పి.లక్ష్మీకుమారి, గంటా నూకరాజు, కనకల అప్పల నాయుడు, ఎం సంజీవ్ కుమార్, గండిబోయిన పోలి రాజు తదితరులు పాల్గొన్నారు

గోపాలమిత్రుల వినతి

23 ఏళ్లుగా పనిచేస్తున్న తమకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ స్థానిక టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గంటా శ్రీనివాసరావుకు రాష్ట్ర గోపాల మిత్ర సర్వీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.

ప్రచారం చేస్తున్న జోగులు

వైసిపి అభ్యర్థి జోగులు ప్రచారం

ప్రజాశక్తి -నక్కపల్లి:మండలంలోని అమలాపురం, మూలపర్ర, పాటిమీద, బంగారమ్మ పేట గ్రామాల్లో గురువారం పాయకరావుపేట నియోజకవర్గం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కంబాల జోగులు ప్రచారం చేపట్టారు.పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటా ప్రచారం చేపట్టి, సంక్షేమ పథకాలకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, పార్టీ మండల శాఖ అధ్యక్షులు శీరం నరసింహమూర్తి, జడ్పీటిసి సభ్యురాలు కాసులమ్మ, నాయకులు సూరకాసుల గోవింద్, కొప్పిశెట్టి హరి బాబు, ఎలమంచిలి తాతబాబు పాల్గొన్నారు.

ప్రచారం చేస్తున్న నాయకులు

మాడుగులలో కాంగ్రెస్ ప్రచారం

ప్రజాశక్తి - మాడుగుల: మాడుగులలో కాంగ్రెస్ పార్టీ నేతలు గురువారం ప్రచారం చేపట్టారు. మాడుగుల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బొడ్డు శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి వేగి వెంకటేష్ సతీమణి వేగి ప్రత్యూషలు మాడుగుల, కెజే పురం గ్రామాల్లో ప్రచారం చేశారు. ఇంటింటికి వెళ్లి తమ అమూల్యమైన ఓటును హస్తం గుర్తుకు వేయాలని కోరారు. ప్రజలతో మమేకమైవారి సమస్యను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు పడాల కొండలరావు, మండల కాంగ్రెసు అధ్యక్షులు బాలిబోయిన అప్పారావు, ఎస్సీ సెల్ మండల చైర్మన్ బడిబండి రాజు, పరిదేశి, నియోజకవర్గ యూత్ ప్రెసిడెంటు యేసు రాజు, సిపిఎం నాయకులు రొంగలి దేముడు నాయుడు, యువజన నాయకుడు సతీష్ పాల్గొన్నారు.

ప్రచారం చేస్తున్న బండారు

కూటమి నేతల ప్రచారం

ప్రజాశక్తి-చీడికాడ: మండలంలో గురువారం కోణం పంచాయతీతో పాటు వీరభద్ర పేట, కండివరం గ్రామాలలో తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి అభ్యర్థి బండారు సత్యనారాయణ ఎన్నికల ప్రచారం చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాడుగుల నియోజకవర్గం అభివృద్ధికి పాటు పడతామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రామానాయుడు, పార్టీ అధ్యక్షులు చిన్నమనాయుడు, మాజీ సర్పంచ్ అప్పారావు, కోణం జలాశయం చైర్మన్ ముసలి నాయుడు, జనసేన నేతలు గుమ్మడి శ్రీరామ్ పాల్గొన్నారు.

మర్రిపాలెంలో కాంగ్రెస్ ప్రచారం

ప్రజాశక్తి-సీతమ్మధార : ఉత్తర నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి లక్కరాజు రామారావు మర్రిపాలెంలో ప్రాంతంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని తెలిపారు. ఉత్తర నియోజకవర్గంలో పలు సమస్యలతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఎమ్మెల్యేగా గెలిస్తే వాటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ప్రతి ఒక్కరూ హస్తం గుర్తుపై ఓటువేసి తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.

52వ వార్డులో ఆడారి ప్రచారం

ప్రజాశక్తి-వేపగుంట : జివిఎంసి 52వ వార్డు పరిధి కరాస రామాలయం వీధి, ప్రియాంక కాలనీ తదితర ప్రాంతాల్లో పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్, డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ కలిసి గురువారం ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యేగా తనను, విశాఖ ఎంపీగా బొత్స ఝాన్సీని గెలిపించాలని ఆనంద్‌కుమార్ కోరారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్.కృష్ణ, జియ్యాని మారుతి, జియ్యాని విజయ్‌కుమార్, శ్రీదేవి వర్మ పాల్గొన్నారు.

గోపాలపట్నం : జివిఎంసి 90వ వార్డు పరిధి శ్రీనివాస్‌నగర్‌లో వార్డు అధ్యక్షులు నమ్మి శ్రీనివాసరావు, ఇన్‌ఛార్జి చుక్కా ప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యాన ఆడారి ఆనంద్ కుమార్ సతీమణి ఆడారి మాలతి, కో-అబ్జర్వర్ పేడాడ రమణికుమారితో కలిసి ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గంలో ఆడారి ఆనంద్ కుమార్ చేపట్టిన అభవృద్ధిని చూసి ఓటెయ్యాలని మాలతి అభ్యర్థించారు.

కరాసలో ప్రచారం చేస్తున్న ఆనంద్ కుమార్ తదితరులు

సిపిఐ ఇంటింటి ప్రచారం

ప్రచారం చేస్తున్న సిపిఐ అభ్యర్థి అత్తిలి విమల

ప్రజాశక్తి -గోపాలపట్నం : ఇండియా ఫోరం బలపరిచిన పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి అత్తిలి విమల విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. విద్యార్థి, యువజన, మహిళా, దళిత ప్రజా సంఘాల నేతలతో మమేకమై నియోజకవర్గ పరిధిలోని మర్రిపాలెం కరాస, గోపాలపట్నం లక్ష్మీనగర్, ఎపిఎస్ఇబి కాలనీ, పారిశ్రామిక ప్రాంతంలోని పిలకవానిపాలెం, పాత ములగాడకాలనీ, టిడ్కో కాలనీ, మల్కాపురం, సింధియా, కంచరపాలెం, అశోక్ పార్క్, ఎన్ఎడి, బుచ్చిరాజుపాలెం, మర్రిపాలెం తదితర ప్రాంతాల్లో ఇంటింటా తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. కమ్యూనిస్టు అభ్యర్థుల విజయం నేటి రాజకీయ వ్యవస్థలో అనివార్యమని వివరించారు. ప్రభుత్వరంగ సంస్థల రక్షణ వామపక్ష, ఇండియా కూటమి అభ్యర్థులతోనే సాధ్యమని అత్తిలి విమల పేర్కొన్నారు. కార్యక్రమంలో కసిరెడ్డి సత్యనారాయణ, పి.చంద్రశేఖర్, క్షేత్రపాల్, ఎస్‌కె రెహమాన్, కె.సత్యాంజనేయ, జి.రాంబాబు, ఆర్.శ్రీనివాసరావు, బేగం, పుష్ప, దేవుడమ్మ, అత్తిలి రవి, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

టిడిపి హయాంలో అభివృద్ధి

పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి గణబాబు

ప్రజాశక్తి-గోపాలపట్నం : టిడిపి ప్రభుత్వ హయాంలోనే పశ్చిమ నియోజకవర్గం అభివృద్ధి సాధించిందని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గణబాబు అన్నారు. జివిఎంసి 91వ వార్డు పరిధి లక్ష్మీనగర్, గోపాలపట్నంలో కూటమి నాయకులతో కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా గణబాబు మాట్లాడుతూ, లక్ష్మీనగర్ తమ అమ్మ పేరున వెలసిన ప్రాంతమన్నారు. ఈ ప్రాంతంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశామని తెలిపారు. దేవస్థానం భూ సమస్య పరిష్కారానికి కృషిచేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో 90వ వార్డు కార్పొరేటర్ బొమ్మిడి రమణ, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రచార సభలో మాట్లాడుతున్న గణబాబు

పవన్ మాటలేమయ్యాయి?

ప్రజాశక్తి-పెందుర్తి : పార్టీలు మారే వ్యక్తులను జనసేనలోకి తీసుకునే ప్రసక్తేలేదన్న పవన్‌కల్యాణ్ మాటలు ఏమయ్యావని పెందుర్తి నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి అన్నంరెడ్డి అదీప్‌రాజు ప్రశ్నించారు. రాంపురం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పవన్‌కల్యాణ్ తనపై చేసిన ఆరోపణల్లో ఏమాత్రం వాస్తవం లేదన్నారు. ఐదేళ్లలో ఎక్కడా రౌడీయిజం, గూండాయిజం, భూకబ్జాలను చేయలేదన్నారు. ఇప్పుడు జనసేన నుంచి పోటీచేస్తున్న పంచకర్ల రమేష్‌బాబు భూకబ్జాలు చేస్తున్నారని గతంలో పవన్ కల్యాణ్ విమర్శించిన వీడియోను చూపించారు. అటువంటి వ్యక్తికే ఇప్పుడు టికెట్ ఇచ్చారని ఎద్దేవాచేశారు. వైసిపి సంక్షేమ పథకాలు తమను గెలిపిస్తాయన్నారు.

కెకె.రాజుకు బొట్టు పెడుతున్న మహిళ

'ఉత్తరం'లో అభివృద్ధి

ప్రజాశక్తి-సీతమ్మధార : గడిచిన ఐదేళ్లలోఉత్తర నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసినట్లు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కెకె.రాజు తెలిపారు. జివిఎంసి 43వ వార్డులో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 43వ వార్డులో 20 సంవత్సరాలుగా పరిష్కారం కాని ఎన్నో సమస్యలను పరిష్కరించినట్లు తెలిపారు. సుమారు రూ.18 కోట్లతో పలు అభివృద్ధి పనులు చేసినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల పరిశీలికలు చొక్కాకుల వెంకటరావు బాణాల శ్రీనివాసరావు, స్థానిక కార్పొరేటర్ ఉషశ్రీ పాల్గొన్నారు.

పదిమంది వాలంటీర్లు రాజీనామా

ప్రజాశక్తి -పద్మనాభం : మండలంలోని బిహెచ్.పురం, కోరాడ గ్రామాలకు చెందిన పదిమంది వాలంటీర్లు గురువారం రాజీనామా చేశారు. పద్మనాభం ఎంపిడిఒ కార్యాలయానికి వెళ్లి రాజీనామా పత్రాలు అందజేశారు. కార్యాలయంలో అధికారులు ఎవరూ లేకపోవడంతో అక్కడున్న సిబ్బందికి రాజీనామా పత్రాలు అందించారు బిహెచ్.పురం గ్రామానికి చెందిన 8 మంది, కోరాడకు చెందిన ఇద్దరు రాజీనామా పత్రాలు సమర్పించారు.

నేడు రాజ్యాంగ పరిరక్షణ వేదిక సదస్సు

ప్రజాశక్తి-అనకాపల్లి : రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక న్యూకాలనీ రోటరీ క్లబ్‌లో 'రాజ్యాంగాన్ని పరిరక్షించండి- ఇండియా కూటమిని గెలిపించండి' అనే అంశంపై సదస్సు జరుగుతుందని వేదిక నాయకులు గంట శ్రీరామ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30 గంటలకు ప్రారంభమయ్యే ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి, రాజ్యాంగ పరిరక్షణ వేదిక రాష్ట్ర కన్వీనర్ వడ్డే శోభనాద్రీశ్వరరావు, కో కన్వీనర్ కె.విజయరావు, విభజన హామీల సాధన సమితి రాష్ట్ర కార్యదర్శి చలసాని శ్రీనివాస్, మాజీ ఐఏఎస్ అధికారి శ్రీనివాస్, ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ప్రధాన కార్యదర్శి ఎ.అజశర్మ, వివిధ నియోజకవర్గాలకు చెందిన ఇండియా కూటమి అభ్యర్థులు పాల్గొంటారని తెలిపారు.

వైసిపి అభ్యర్థి కన్నబాబురాజు ప్రచారం

ప్రజాశక్తి-అచ్యుతాపురం : మండలంలోని రామన్నపాలెం, మోసయ్యపేట, చౌడపల్లి గ్రామాలలో వైసిపి ఎలమంచిలి ఎమ్మెల్యే అభ్యర్థి యువి.రమణమూర్తిరాజు గురువారం ప్రచారం చేపట్టారు. ఫ్యాన్ గుర్తులపై ఓట్లు వేసి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జడ్పిటిసి లాలం రాంబాబు, వైసిపి నాయకులు దేశంశెట్టి శంకర్రావు, వడిశిల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అనకాపల్లి : జివిఎంసి 82వ వార్డు శారద కాలనీ 6, 7 వీధుల్లో వైసిపి పట్టణ కార్యదర్శి గైపూరి రాజు ఆధ్వర్యాన గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మందిని రాజు, సురభి సాయి, చల్లా నానాజీ, పెంటా వాసు, పెంటా సీతారాం, కె.కరుణ, ఎస్.లోవరాజు, సురభి లక్ష్మి, మల్ల సంతోష్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వైసిపి ఎలమంచిలి అభ్యర్థి కన్నబాబు రాజు

ఆర్టీసీ డ్రైవర్‌పై మందుబాబుల దాడి

ప్రజాశక్తి- వడ్డాది

అనకాపల్లి డిపోకి చెందిన ఆర్టీసీ బస్సు మాడుగుల నుండి అనకాపల్లి వస్తున్న సమయంలో బుచ్చయ్యపేట మండలం విజయరామరాజుపేట వంతెన వద్ద మందు బాబులు ఆపి వీరంగం సృష్టించారు. ముగ్గురు వ్యక్తులు బస్సుకు బైక్‌ను అడ్డంగా పెట్టి డ్రైవర్ కిందకి దింపి ఆయనపై దాడి చేశారు. దీనిని ప్రశ్నించిన ప్రయాణికులపైనా ఎదురు తిరిగారు. వీడియోలు తీస్తున్న వారిపై దాడికి ప్రయత్నించారు. ద్విచక్ర వాహనంపై వస్తున్న వారికి బస్సు డ్రైవర్ దారి ఇవ్వలేదన్న కారణంతో బస్సు డ్రైవర్‌పై దాడి చేశారు. వెనక వస్తున్న లారీ డ్రైవర్ ఇదేంటని ప్రశ్నించగా లారీ డ్రైవర్‌ని చితకబాది తీవ్రంగా గాయపరిచారు. లారీ అద్దం రాయితో పగలగొట్టారు. వారి ప్రవర్తనను చూసి స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఆర్టీసీ డ్రైవర్ కండక్టర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ముగ్గురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకొని కేసు నమోదు కేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆర్ఎస్ఐ సూరిబాబుకు ఘనంగా వీడ్కోలు

ప్రజాశక్తి- అనకాపల్లి : పోలీస్ శాఖలో పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన ఆర్ఎస్ఐ కె.సూరిబాబుకు గురువారం ఘనంగా వీడ్కోలు పలికారు. జిల్లా ఎస్పీ కెవి.మురళీకృష్ణ ఆధ్వర్యంలో ఎస్పీ కార్యాలయంలో గురువారం సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీలు బి.విజయభాస్కర్, పి.సత్యనారాయణరావు, ఏఆర్ డీఎస్పీ పి.నాగేశ్వరరావు, ఏఓ బి.శారద, ఇన్స్పెక్టర్లు సతీష్, మన్మధరావు, ఆర్ఎస్ఐలు దిల్లేశ్వరరావు, ఆదినారాయణ, సూరిబాబు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

సూరిబాబు దంపతులను సత్కరిస్తున్న ఎస్‌పి మురళీకృష్ణ

హత్య కేసులో నిందితుడు అరెస్టు

ప్రజాశక్తి-బుచ్చయ్యపేట : బుచ్చయ్యపేట మెయిన్ రోడ్డులో బుధవారం జరిగిన తాటికొండ అచ్చమనాయుడు హత్య కేసులో నిందితుడు గన్రెడ్డి శ్రీనివాసరావును అరెస్టు చేసినట్లు కొత్తకోట సిఐ ఎల్.అప్పలనాయుడు తెలిపారు. గురువారం సాయంత్రం బుచ్చయ్యపేట పోలీస్ స్టేషన్‌లో ఆయన స్థానిక విలేకరులకు హత్య కేసు వివరాలను తెలియజేశారు. మృతుడు అచ్చం నాయుడుకు, నిందితుడు గన్రెడ్డి శ్రీనివాసరావు కుటుంబాలకు మధ్య గొడవలు ఉన్నాయి. మంగళవారం రాత్రి ఇద్దరి మధ్య వివాదం జరిగింది. ఈ నేపథ్యంలో శ్రీనివాసరావు బుధవారం ఉదయం అచ్చంనాయుడుని కత్తితో నరకడం ఆయన మృతి చెందినట్లు తమ దర్యాప్తులో తేలిందని సిఐ తెలిపారు. నిందితుడు శ్రీనివాసరావును గురువారం రాజాం జంక్షన్లో అరెస్టు చేసి కోర్టుకు తరలించినట్లు చెప్పారు. కార్యక్రమంలో స్థానిక ఎస్సై డి ఈశ్వరరావు పాల్గొన్నారు.

ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న కొణతాల తదితరులు

కొణతాలకు మద్దతుగా ప్రచారం

ప్రజాశక్తి -అనకాపల్లి : పట్టణంలోని పాత 23వ వార్డు పరిధి పల్లపు వీధి, దాడి వారి వీధి, దాసరిగెడ్డ రోడ్, దుడ్డు వీధి, విల్లూరి జోగినాయుడుగారి వీధిలో గురువారం కూటమి అభ్యర్థులు కొణతాల రామకృష్ణ, సిఎం.రమేష్‌లను గెలిపించాలని ప్రచారం చేశారు. కార్యక్రమంలో నాయకులు మురళి, బుద్ధ శ్రీను, కెఎం. నాయుడు, రాముడు, సంతోష్ పాల్గొన్నారు. అనకాపల్లి పట్టణంలో శెట్టి బలిజ, యాత సామాజిక తరగతి వారితో కొణతాల రామకృష్ణ, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ గురువారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు.

టిడిపిలో చేరిన వైసిపి నాయకులు

అనకాపల్లి : మండలంలోని మాకవరం గ్రామానికి చెందిన వైకాపా సీనియర్ నాయకులు రావి వెంకటరావు (బాబుల్ దొర), ఆయన అనుచరులు గురువారం టిడిపిలో చేరారు. వారికి నియోజకవర్గ ఇన్చార్జ్ గోవిందా సత్యనారాయణ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు గొంతిన శ్రీనివాసరావు, మొయ్యా నూకరాజు, వసాది సుదీర్, ఎంపీటీసీ నారపిన్ని చంద్ర శేఖర్, చల్లం నాయుడు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

టిడిపి అభ్యర్థి రాజు ప్రచారం

ప్రజాశక్తి -బుచ్చయ్యపేట : మండలంలోని మల్లం, ఆర్మీవరం పురం, ఆర్ భీమవరం, రాజాం, దిబ్బిడి, కందిపూడి, పోలేపల్లి, కేపి అగ్రహారం తదితర గ్రామాల్లో టిడిపి చోడవరం ఎమ్మెల్యే అభ్యర్థి కెఎస్ఎన్ఎస్ రాజు గురువారం ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో విశాఖ డెయిరీ డైరెక్టర్ సత్యనారాయణ, గోకవాడ కోటేశ్వరరావు, పాల్గొన్నారు.